1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
సోమవారం | 26 ఆగస్టు 2024 | www.navatelangana.com

ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలి



నవతెలంగాణ-సిద్ధిపేట : హైదరాబాద్ తొలి మేయర్ గా కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ నగరానికి ఎంతో సేవలు అందించారని, ఆయన స్ఫూర్తితో ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పట్టణంలో ముస్తాబాద్ రోడ్డులో కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి అడుగుజా డల్లో ముదిరాజ్ సమాజం ముందుకు సాగాలని, ముదిరాజ్ సమాజం నుంచి సిద్దిపేటలో సర్పంచులుగా, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్లుగా అనేక పదవుల్లో ముదిరాజులను గౌరవించుకున్నామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ముదిరాజ్ ఆత్మగౌరవ భవనాన్ని సిద్ధిపేటలో నిర్మించుకున్నామని, అదేవి ధంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ ఆత్మ గౌరవ భవనాలు ఉన్న నియోజ కవర్గం సిద్ధిపేట ఒకటేనని అన్నారు. ముదిరాజ్ రిజర్వేషన్‌కు బీఆర్ఎస్ పార్టీ సహకరి స్తుందని, మత్స్యకారులకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కొత్త సభ్యత్వ కార్డులను మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ చౌరస్తాని కృష్ణస్వామి జంక్షన్‌గా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ముదిరాజ్ సమాజ్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తల్లి, కూతుళ్ల అదృశ్యం



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మండలం ఇమాంపూర్ గ్రామానికి చెందిన తల్లి కవిత, కూతురు అలేఖ్యలు అదృశ్యమయ్యారు. తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇమాంపూర్ గ్రామానికి చెందిన మ్యాదరి కవిత, కూతురు అలేఖ్యలు ఇద్దరు తూప్రాన్‌కు ఈ నెల 22వ తేదిన వచ్చారు. తూప్రాన్‌లో నివాసం ఉంటున్న మేనల్లుడికి యాక్సిడెంట్ అయిందని తెలవపడంతో చూసి రావడానికి వచ్చిన కవిత, అలేఖ్యలు తిరిగి ఇమాంపూర్‌కు చేరుకోలేదు. కవిత ఫోన్ నంబర్‌కు ఫోన్ చేస్తే గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట్ చేసి ఫోన్ బస్సులో దొరికిందని తెలపగా కవిత భర్త మేదరి స్వామి ఫోన్ తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. మేదరి స్వామి బంధువుల వద్ద తల్లి, కూతుళ్ల కోసం వెదికిన ఆచూకి లభించలేదని తెలిపారు. కవిత భర్త స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివానంద్ తెలిపారు.

మార్కెట్ పాలకవర్గాలకు నియామకం ఎప్పుడో

- మంత్రి వద్దకు నాయకుల క్యూ
- అందోల్, పుల్కల్ మండలాల నుంచి ఆశావాహులు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గం పరిధిలోని జోగిపేట, వట్‌పల్లి, రాయికోడ్ మార్కెట్ కమిటీ పాలకవర్గాలకు నియామకాల కోసం ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇదివరకే మెజార్టీ శాతం మార్కెట్ కమిటీల పాలకవర్గాలను ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఎవరికి వారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వద్ద తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం మార్కెట్ పాలకవర్గాలకు రిజర్వేషన్లు ఇదివరకే ఖరారు చేసింది. నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట వ్యవసాయ ప్రస్తుతం ఓసీ జనరల్ స్థానం కు కేటాయించారు. దీంతో జోగిపేట మార్కెట్ పరిధిలోని అందోల్, పుల్కల్, టేక్మాల్ మండలాలకు సంబంధించిన ఆశావాహులు తమకంటే తమకే దక్కుతుందని నాయకుల వద్ద చెబుతున్నారు.

జోగిపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం అందోలు, పుల్కల్ మండలాలకు చెందిన నాయకులు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందోలు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెజార్టీ శాతం చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎం. పద్మనాభరెడ్డి, డాకూర్ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, షుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి లు ఆశిస్తున్నారు. పుల్కల్ మండలానికి చెందిన సీడీసీ డైరెక్టర్ దుర్గారెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రా రెడ్డిలు ఆశిస్తున్నట్లు తెలిసింది. జోగిపేట మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ చింతల సురేష్ పదవి కోసం మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జోగిపేట మార్కెట్ కమిటీకి ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో మంత్రి దామోదర రాజనర్సింహ ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టులో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఉండడంతో అప్పటివరకు పాలకవర్గం ప్రకటించే ఛాన్స్ లేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట మార్కెట్ కమిటీకి క్రేజీ ఎక్కువగా ఉండడంతో ఎవరిని నియమిస్తే పార్టీకి ప్రభుత్వానికి లబ్ధి చేకూరుతుందని ఆయన ప్రణాళికలు వేస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి పర్యటనలలో ఆశావాహులు ఎక్కువగా పాల్గొంటున్నారు. సెక్రటేరియట్, మంత్రి నివాసానికి వెళ్లి మరి తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని వేడు కుంటున్నారు. జోగిపేట మార్కెట్ కమిటీ ఎవరిని వరిస్తుందోనని పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు.

ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలి

- మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సున్నం రవీందర్



నవ తెలంగాణ- కౌడిపల్లి 67

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సున్నం రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో మత్స్య సహకార సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధ్యక్షులు సున్నం రవీందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి జిల్లాలో ఉన్న చెరువుల కుంటల మరమ్మత్తులు చేపట్టాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మత్స్యకారులకు వలలు, ఎక్సెల్ బండ్లను సబ్సిడీ ద్వారా అందియాలని ఆయన కోరారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చేప పిల్లలు ఇవ్వకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రతి మండల కేంద్రంలో స్థలం కేటాయించి భవనాన్ని మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, తోపాటు మత్స్య పారిశ్రామిక సభ్యులు పాల్గొన్నారు.

హైడ్రాతో భూ కబ్జాదారుల గుండెల్లో గుబులు

నవతెలంగాణ-తూప్రాన్



తెలంగాణలో అక్రమ కట్టడాలు, కబ్జాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ సర్వత్ర ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయన్నారు. డ్రగ్స్ వినియోగం నివారణపై చర్యలు చేపట్టడం, గంజాయి సర ఫరా అరికట్టడంపై, ఫుడ్ నాణ్యత పరిమాణాలు పాటించని హోటల్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఉక్కుపాదం ప్రకటిస్తున్న తీరుపై తెలంగాణ ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అక్రమ కట్టడాలు, డ్రగ్స్, గంజాయి, బడా హోటల్స్‌పై చర్యలకు సైతం వెనుకాడడానికి సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు అండగా నిలవాలని బుడ్డ భాగ్యరాజ్ విజ్ఞప్తి చేశారు.

జ్యోతి విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని జ్యోతి విద్యాలయం హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్.వెంకటనారాయణ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులతో శ్రీకృష్ణ, గోపికలుగా విద్యార్థులతో కార్యక్రమాలు చేపట్టామన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉండేట్లుగా పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి సంప్రదాయ పండగల వేడుకలను పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు భారతీయ సంస్కృతి విలువలను తెలుసుకోవాలని, పద్ధతులు అలవర్చుకోవాలన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాలలో చేసిన కార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను అలరించాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన చేయాలి

డీఈఓ రాధాకిషన్





నవతెలంగాణ-తూప్రాన్

ఉపాధ్యాయులు పప్రశాంత వాతావరణంలో విద్యాబోధన చేయాలని డీఈఓ రాధాకిషన్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సమావేశం ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మెదక్ జిల్లా అధ్యక్షులు మధుమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో రాధాకిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు మెదక్ జిల్లా వ్యాప్తంగా టీచర్ల బదిలీల్లో భాగంగా పాఠశాలల్లో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సరైన సూచనలు చేయాలన్నారు. విద్యార్థులతో సున్నితంగా వ్యవహరించాలన్నారు. సమయసారిని పాటించాలని, విధుల నిర్వహణలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో విద్యా బోధన చేయాలన్నారు. తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బానుచందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తీర్ణత శత శాతం వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరడానికి ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర కోశాధికారి తుకారాం, జిల్లా అధ్యక్షులు మధుమోహన్, ప్రధాన కార్యదర్శి సత్యం, ఎంఈఓలు నీలకంఠం, బుచ్చానాయక్, రాష్ట్ర అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వెంకటస్వామి, సిద్దిపేట మానిటరింగ్ ఆఫీసర్ రామస్వామి, మెదక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, సీనియర్ ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, నీరజ, శ్రీనివాస్ రావు, సాయిరెడ్డి, ధనుంజయ, వేణుగోపాలరావు, గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీ నటరాజ స్ఫూర్తి డ్యాన్స్ అకాడమికి చోటు

- 130 మంది కూచిపూడి విద్యార్థులతో నృత్య ప్రదర్శన
- రామదాసు కీర్తనపై 9.05 నిమిషాల నృత్య ప్రదర్శన



నవతెలంగాణ-సంగారెడ్డి

వండర్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ వారి సమక్షంలో రామదాసు కీర్తనపై ఒకేసారి 130 మంది కూచిపూడి నృత్య కళాకారుల నాట్య ప్రదర్శనతో నటరాజ స్ఫూర్తి డ్యాన్స్ అకాడమీకి చోటు దక్కిందిచుకున్నది. ఆదివారం శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్లో శ్రీ నటరాజ స్ఫూర్తి డ్యాన్స్ అకాడమీ, కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురు కే. జ్యోతి కులకర్ణి, వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులుతోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ఈ నృత్య ప్రదర్శన నిర్వహించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలంగాణ కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో 130 మంది కూచిపూడి నృత్య కళాకారులు రామదాసు కీర్తనపై 9 నిమిషాల 5 సెకండ్ల పాటు లయబద్ధంగా నాట్య ప్రదర్శన చేశారు. కళాకారులు చేసిన నాట్య ప్రదర్శనతో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేసినట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోఆర్డినేటర్ నరేందర్ గౌడ్ ప్రకటించారు. అద్భుతమైన ప్రదర్శన చిన్నారులు ఇచ్చారని ఆయన కొనియాడారు. నాట్య గురువు జ్యోతి కులకర్ణి విద్యార్థులకు చక్కని నైపుణ్యాన్ని అందించినందుకు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ సంగారెడ్డిలో కూచిపూడి నాట్య ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం ఎంతో సంతోషంగాను, గర్వంగాను ఉందన్నారు. నాట్య ప్రదర్శన కావించిన చిన్నారులను ఆయన అభినందించారు. వాసవి మా ఇల్లు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాసవి మా ఇల్లు సభ్యులకు, పాఠశాల యజమాన్యానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులకు మేమంటోలు ఇచ్చి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్థో సర్జన్ డాక్టర్ హరికుమార్ గౌడ్, సంగారెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, యువజన సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాల కృష్ణ, వాసవి మా ఇల్లు జనరల్ సెక్రెటరీ పుల్లూరి ప్రకాష్, కోశాధికారి తోపాజి హరీష్, నాయికోటి రామప్ప, కూన సంతోష్, ప్రదీప్, జార్జ్, తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్‌గా పేరు పెట్టడంపై హర్షం

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు మన్నె శ్రీనివాస్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని హల్దీ వాగుపై ఉన్న కిష్టాపూర్ డ్యాం వద్ద తూప్రాన్ ముద్దుబిడ్డ గద్దర్ అలియాస్ గుమ్మడి విఠల్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన నీటి ఎత్తిపోతల పథకానికి గద్దర్ పేరు పెట్టడంపై తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు మన్నె శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ గతంలో గద్దర్ వర్ధంతి రోజున తూప్రాన్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రతిపాదించారని తెలిపారు. గడప దేవేందర్ ప్రతిపాదనను పరిగణలోకి తీసుకున్న తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తీసుకోవడం సంతోషకరమన్నారు. రూ.3.50 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన హల్దీ డ్యాంపై నీటి ఎత్తిపోతల పథకానికి మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవ మద్దతుతో గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ అనే పేరు నామకరణం చేశారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం చేసినందుకు మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ సొంత గ్రామమైన తూప్రాన్ ప్రజలు గద్దర్ రుణం తీర్చుకున్నట్లుగా భావించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువకులను విద్యార్థులను తెలంగాణ ప్రజలను తన ఆటపాటలతో ఉద్యమం వైపు మళ్లించి, తెలంగాణ సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించిన వైనం తూప్రాన్ ప్రజల కళ్ళముందు ఉందన్నారు. గద్దర్ రాష్ట్రంలో ఎక్కడికెళ్ళినా తూప్రాన్ ముద్దుబిడ్డగానే చెప్పుకోవడం తూప్రాన్ ప్రజల అదృష్టమన్నారు. గద్దర్ పేరుతో తూప్రాన్ పట్టణానికి ఒక ప్రత్యేకమైన, విశేషమైన గుర్తింపు వచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

తోషిబాలో భారీ మెజార్టీతో సీఐటీయూ గెలుపు ఖాయం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్



నవతెలంగాణ-సంగారెడ్డి

తోషిబా పరిశ్రమలో భారీ మెజారిటీతో సీఐటీయూ గెలుపు ఖాయం అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో తోషిబా కార్మికుల జనరల్ బడి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ.. తోషిబాలో అవకాశవాదులను ఓడిం చాలని, సీఐటీ యూను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. చారిత్ర తమకమైన వేతన ఒప్పందం చేసిన చరిత్ర సిఐటీయూదేనని గుర్తు చేశారు. గతంలో ఉన్నవాళ్ళ ఈ పరిశ్రమలో ఏ ఒక్క హక్కు కూడా సాధించలేదన్నారు. సీఐటీయూ వచ్చిన తర్వాతనే కార్మికు లకు ఉద్యోగ భద్రత సాధ్యమైందన్నారు. మంచి బోనస్, మంచి గిఫ్టులు, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయించిన చరిత్ర సీఐటీయూకే దక్కుతుందన్నారు. ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో సీఐటీయూ నాయకత్వం ఉంటుందన్నారు. చుక్క గుర్తు మీద ఓటు వేసి భారీ మెజర్టి తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఐ టీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు కే.రాజయ్య, యూనియన్ నాయకులు అనం తరావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, రహీం, తిరుపతి పాల్గొన్నారు.

పెద్ద నిజాంపేటకు పోయేదేట్ల ?

- బురదమయంగా రోడ్డు
- ప్రభుత్వము వెంటనే రోడ్డు మంజూరు చేయాలని గ్రామాల ప్రజలు వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని చెప్తున్నది . కానీ సిద్దిపేట జిల్లా అక్బర్ పేట మండలం చిన్న నిజాంపేట గ్రామం నుంచి మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రానికి రావాలంటే ఎంతో ఇబ్బందిగా ఏర్పడుతుందని చిన్న నిజాంపేట నుంచి పెద్ద నిజాంపేటకు వరకు కేవలం 5 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉన్నదని ప్రభుత్వము వెంటనే రోడ్డు మంజూరు చేయాలని ఇరు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. చిన్న నిజాంపేట గ్రామాల ప్రజల యొక్క బ్యాంకు ఖాతాలు పెద్ద నిజాంపేట మండల కేంద్రంలోని మంజీరా గ్రామీణ బ్యాంకులో ఉన్నాయని ప్రతిరోజు పెద్ద నిజాంపేటకు రావాలంటే కాలి నడకన కూడా నడవలేని దుస్థితిలో రోడ్డు ఉందని ప్రజలు వాపోతున్నారు. అధికారులకు గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము స్పందించి చిన్న నిజాంపేట నుండి పెద్ద నిజాంపేటకు రోడ్డును వేసి ప్రజల కష్టాలను తొలగించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

వెంటనే రోడ్డు మంజూరు చేయాలి

చంద్రం చిన్న నిజాంపేట వాసి



పెద్ద నిజాంపేట నుంచి చిన్న నిజాంపేటకు వెళ్లాలంటే రోడ్డు పూర్తిగా బురదమయంగా ఉందని నడవలేని పరిస్థితి, ప్రతి సంవత్సరం ప్రభుత్వాలకు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని, మా యొక్క బ్యాంకు ఖాతాలు పెద్ద నిజాంపేటలోని మంజీరా గ్రామీణ బ్యాంకులో ఉన్నాయని అక్కడికి రావాలంటే నానా ఇబ్బందులు పడుతున్నాము. పెద్ద నిజాంపేట నుంచి చిన్న నిజాంపేటకు కేవలం 5 కిలోమీటర్ల దూరం అని ఎలాగైనా ప్రభుత్వము స్పందించి వెంటనే రోడ్డు మంజూరు చేయాలని కోరుతున్నాం.

చిట్యాల దేవయ్య ఆశయాల బాటలో సామాజిక ఉద్యమాలు

- ఉద్యమ నాయకునికి నివాళి

నవ తెలంగాణ-మెదక్ టౌన్ 63



చిట్యాల దేవయ్య ఆశయాల సాధనకు జిల్లాలో సామాజిక ఉద్యమాలు కొనసాగిస్తామని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 14వ తేదీన రిటైర్డ్ టీచర్ చిట్యాల దేవయ్య మరణించగా, ఆదివారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో చిట్యాల దేవయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నాయకులు అందరూ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేవల్ కిషన్ భవనంలో జరిగిన సంతాప సభకు కవి కవిత, టీపీఎస్‌కే జిల్లా ఇన్చార్జి కె.నర్సమ్మ అధ్యక్షత వహించారు. దేవయ్య సంతాప సభకు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవయ్య టీచర్‌గా పని చేస్తూనే సామాజిక, ప్రజా ఉద్యమాల కోసం తన వంతు కృషి చేశారన్నారు. ఉద్యమ కారులు ఎప్పుడు సమాజంలో జరుగుతున్న రుగ్మతలను గుర్తించి వాటిని కవితలు, పాటల రూపంలో ప్రజలకు తెలియజేసేవారన్నారు. పేద ఉమ్మడి కుటుంబంలో పుట్టి కుల, మత వర్గాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. సాధారణ జీవితం నుంచి అసాధారణ ప్రతిభను సాధించారన్నారు. టీపీటీఎఫ్ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి మాట్లాడుతూ 1980లో ఉపాధ్యాయ ఉద్యమాలలో చాలా ముఖ్యపాత్ర పోషించాలని ఆయన కొనియాడారు. ఆ రోజులలో వస్తున్న సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు సభలు నిర్వహించామన్నారు. జిల్లాలో మంజీర అక్షర ప్రభ సార ఉద్యమాలలో తన వంతుగా ప్రజలను అక్షరాసులుగా తీర్చడం సారాను వ్యతిరేకించడం వంటి ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఉద్యమాలలో చివరి వరకు పని చేయాలంటే ఉద్యమకారులు అందరు కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. . రిటైర్డ్ టీచర్ రామస్వామి టీపీటీఎఫ్ యూనియన్ జిల్లా నాయకులు సత్యనారాయణ, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మారావు, గంగాధర్, సామెల్, కవితలు మాట్లాడుతూ దేవయ్య మట్టిలో మాణిక్యం లాంటివాడని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఎన్నో సమస్యలను అధిగమించి సామాజిక ఉద్యమాలలో ప్రజా ఉద్యమాలలో అక్షర సాహిత్య ఉద్యమంలో టీచరుగా, కవిగా, రచయితగా, ఉద్యమకారుడుగా తన వంతు కృషి చేస్తూ ఎంతో ఎత్తుకు ఎదిగిన మహనీయుడని వారు కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో అనేక పాటలు కవితలు రచించారన్నారు. తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో తన పాటలతో ఉద్యమానికి ఉత్సాహం నింపేవారని అన్నారు. భౌతికంగా అందరికి దూరమైన తను రచించిన పాటలు, కవితల రూపంలో భావం సాహిత్యం రూపంలో అందరికి స్ఫూర్తిదాయకంగా తన జీవితము నుంచి నేర్చుకోవల్సిన ఆదర్శమూర్తి అని, ఆయన ఒక అక్షర గోళమని అందరిలో పోరాట అగ్నిని రగిలించే స్ఫూర్తి దాత అని వారు కొనియాడారు. వారి ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో సామాజిక ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ చట్టం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని అతిథి గృహంలో న్యాయవాదులకు రక్షణ చట్టం చేయాలని శనివారం న్యాయవాదులు కోరారు. న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు ఎదుర్కుంటున్న వృత్తిపరమైన సమస్యలపై, న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా న్యాయవాదులకు రక్షణ అనివార్యమని, కావున ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటుకు కృషి చేయాలని న్యాయవాదులు కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పడే వరకు ప్రతి న్యాయవాది ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి బార్ అసోసియేషన్ నుంచి పెద్ద ఎత్తున న్యాయ వాదులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పడే వరకు ప్రతి న్యాయవాది వారివారి ప్రాంతాల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు, మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వాని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదుల అభిప్రాయం మేరకు త్వరలో న్యాయవాదుల రక్షణ వేదికను ఏర్పాటు చేసి తద్వారా న్యాయవాదుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది డి. నారాయణ, న్యాయవాదులు లలిత, సుధాకర్, వినిల రెడ్డి, మోహన్, పెంటయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, శ్రీధర్ మహేంద్ర, ఆదిల్, వెంకట్ రాములు, ఇక్బాల్, భాస్కర్, తులసి రాం, శ్రీకాంత్, రాములు, ప్రవీణ్ కుమార్, రవికుమార్, శ్రీధర్ రెడ్డి, శివప్రసాద్,ఖలేద్, తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-జోగిపేట

లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్ అన్నారు. లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ నగేష్ పంపాటి జన్మదినం సందర్భంగా ఆదివారం జోగిపేట గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతు న్నామన్నారు. పేద ప్రజల అవసరాలు తీర్చేందుకే లయన్స్ క్లబ్ కృషి చేస్తుందన్నారు. కంటి వైద్య శిబిరాలు, వైద్య శిబిరాలు, విద్యార్థులకు చేయూత, వృద్ధులకు చేయూత వంటి కార్యక్రమాలను చేపడుత న్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఆకుల రాంబాబు, జోన్ చైర్మన్ తోట్ల రామకృష్ణ, అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి గడ్డమీద సంతోష్, మాజీ ఉపాధ్యక్షులు పి. సంతోష్, ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

మరెల్లి వెంకటయ్యకు ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు



నవతెలంగాణ-జహీరాబాద్

గత 40 ఏండ్ల నుంచి పాఠశాల విధి నిర్వహణలో ఎంతో ప్రతిభ కనబరిచి.. మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలను స్థాపించి ఎందరో విద్యా ర్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేసిన ఆ పాఠశాల కరస్పాం డెంట్ మరెల్లి వెంకటయ్యకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు ధక్కింది. రాష్ట్ర ట్రస్మా సభ్యుల సహకారంతో ఈడు లీడర్స్ ఆధ్వర్యంలో యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ వారు హైదరాబాదులోని ది పార్క్ హెూటల్లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ.. తనకు అవార్డు రావడానికి కారణమైన జహీరాబాద్ ప్రెస్ మా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, దశరథ్‌రెడ్డిలతోపాటు జిల్లా ట్రస్మా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



విశ్వశాంతి కోసం పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

నవతెలంగాణ-పటాన్‌చెరు

విశ్వశాంతి కోసం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్‌చెరు నుంచి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుంచి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం వరకు చేపట్టిన 17వ మహా పాదయాత్రను ఆదివారం ఉదయం జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దంలో అభ్యుదయ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.



డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని బసవ కళ్యాణ మండపంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ అశోక్ షేరి మనువడి తొట్టెల (డోలారోహన) కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ వేడుకలో జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు పాల్గొని చిన్నారని ఆశీర్వ దించారు. అశోక్ శేరి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మెన్ విజయకుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ తంజిం, పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ ఐకాన్ అఫ్ ది ఇయర్ 2024గా ఉదయ్ భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఎడ్యుకేషన్ ఐకాన్ అఫ్ ది ఇయర్ 2024గా శ్రీ వాగ్దేవి హై స్కూల్ డైరెక్టర్ ఎ.ఉదయ్ భాస్కర్ రెడ్డి ఎన్నికైయ్యారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ డైరెక్టర్ ఎ. ఉదయ్ భాస్కర్ రెడ్డి యూనివర్సల్ మేంటోస్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన 15వ ఎడ్యుకేషన్ లీడర్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ సందర్భంగా ఎడ్యుకేషన్ ఐకాన్ అఫ్ ది ఇయర్ 2024గా ఎన్నికైయ్యారు. అసోసియేషన్ సభ్యులు ఉదయ్ భాస్కర్‌రెడ్డికి ప్రశంసా పత్రం అందజేశారు.



ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ సమావేశం

నవతెలంగాణ-చౌటకూర్

సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ అందోల్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి ఆధ్వర్యంలో చౌటకూర్ మండల కేంద్రంలో ఆదివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుకు రాంచెందర్ తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ హాజరై ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా ఉందని, ఆర్టికల్ 341 కు విరుద్ధం కావున దానిని ఖండిస్తునా న్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేవలం రాజకీయ లబ్ది కోసమే అని ఆరోపించారు. నేటి నుంచి జరగబోయే జిల్లా కమిటీ మీటింగ్‌లోఈ విషయంపై మాట్లాడుకుని.. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు సుజాత,అనిత, నాయకులు అనంతయ్య, కరుణాకర్, మల్లేశం, పుండరీకం,మొగులయ్య,బిక్షపతి,తలారి దేవరాజు,మన్నె పూర్ణ, రాజు,బి.దేవయ్య,బి.యదయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

పచ్చని భూముల ఫార్మసిటీ కంపెనీలు నెలకొల్పేందుకు ముందుకొస్తే రైతులు కలిసికట్టుగా పోరాటాలు మరింత తీవ్రతరం చేస్తామని.. వెంటనే భూ సేకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రైతు, భూబాధితుడు డప్పూర్ శివరాజ్ అన్నారు. రైతులు శివరాజ్, రవికుమార్‌తో కలిసి మాట్లాడుతూ.. భూసేకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు భూములు కోల్పోతే జీవనాధారం పోతుందన్నారు. 2003 ఎకరాలు ఫార్మాసిటీ కంపెనీల వస్తే కాలుష్యం వ్యాప్తిచెందుతుందని.. తద్వారా జీవ మనుగడకే ప్రమాదం వాటిల్లితుందన్నారు. భూములు గుంజుకోవాలని చూస్తే.. ఊరుకోబోమన్నారు.

బైక్ అదుపు తప్పి కిందపడడంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బైక్ అదుపు తప్పి కిందపడడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నిజాంపేట శివారులో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కంగ్టి మండలం భీమ్రా గ్రామానికి చెందిన సునీల్(25) తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. నిజాంపేట్ శివారులో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కిందపడ్డాడు. తీవ్ర గాయలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

ఆకుకూరల్లోనే పోషక లవణాలు ఎక్కువ

- న్యూట్రిషన్ శాస్త్రవేత్త సలోమి ఏసుదాస్
- డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆకుకూరల ఉత్సవం
- కుటుంబ సమేతంగా పాల్గొన్న వివిధ రంగాల నిపుణులు

నవతెలంగాణ-జహీరాబాద్

ఆకుకూరల్లోనే పోషక లవణాలు ఎక్కువగా ఉన్నట్టు ఎన్నో పరిశోధనల్లో తేలిందని న్యూటిషన్ నిపుణురాలు సలోమి ఏసుదాస్ అన్నారు. డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ(డీడీఎస్) ఆధ్వర్యంలో జహీరాబాద్ మండలంలోని డిడ్గి గ్రామంలో డీడీఎస్-కృషి విజ్ఞాన్ కేంద్రంలో ఆకుకూరల పండగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సలోమి ఏసుదాస్ హాజరయ్యారు. ఈ ఉత్సవంలో 150 మందికి పైగా రైతులు, శాస్త్రవేత్తలు, ఆరోగ్య నిపుణులు, పట్టణ వాసులు పాల్గొని ఆకుకూరల విలువలను తెలుసు కున్నారు. ఆకుకూరలపై పాటతో సంఘం మహిళలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 40 రకాలకు పైగా ఆకుకూరలు వాటి ఉపయోగాలతో పాటుగా వివరించారు. 20 రకాల ఆకుకూ రలతో చేసిన పంటల భోజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లంచ్‌తో పాటుగా ఆకుకూరలపై చిన్న సినిమాను చూపించటం జరిగింది. ఈ సందర్భంగా డా.సలోమి యేసుదాస్ మాట్లాడుతూ.. డీడీఎస్ వారు 20 ఏండ్ల ముందు ఈ సాగు చేయని ఆకు కూరలపై పరిశోధన మొదలుపెట్టామన్నారు. కేవలం కలుపు మొక్కలుగా భావించే ఈ ఆకుకూరలను.. ఇక్కడి మహిళలు తినటానికి, నారుకు, కంపోస్ట్‌కు ఇలా ఎన్నో విధాలుగా చాలా తెలివితో వాడుతున్నారన్నారు. కాగా ఈ ఆకుకూరలపై హైదరాబాద్‌లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ వారితో కలిసి అనాలిసిస్ చేయగా.. విస్తుపోయే నిజాలు వెల్లడయ్యా యన్నారు. మనకు బాగా తెలిసిన పాలకూర, కొత్తిమీర, ఉసిరి వంటి వాటి కన్నా నాలుగైదు రెట్లు ఎక్కువ పోషకలు ఈ సాగు చేయని ఆకు కూరల్లోనే ఉన్నాయన్నారు. అలాంటి వాటి గురిం చి ప్రజలందరికీ తెలిసేలా డీడీఎస్ వారు ఇలాంటి పండగలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

కాగా ముందుగా సందర్శకులు పొట్పల్లి ఊర్లో జీవ వైవిధ్య చేన్లను సందర్శించారు. అక్కడి సంఘం మహిళా రైతులతో మాట్లాడి వివిధ రకాల ఆకు కూరలు, వాటి ఉప యోగాలు, అవి వండుకునే విధానం వంటి మొదలైన విష యాలపైన అవగాహన పెంచుకున్నారు. డీడీఎస్ రైతులు తమ చేన్లలో 15 రకాల పంటలు మరియు 25కి పైగా ఆకుకూ రల గురించి వివరించా రు. 'నేడు అన్ని రోగాలకు మేము గోలీలకు అలవాటు పడ్డామని.. కానీ మన చుట్టూనే ఉండే ఆకుకూరలులో ఇన్ని పోషకాలు.. ఇని ఔషద గుణాలు ఉన్నాయని తెలుసుకోవటం చాలా కొత్తగా ఉన్నది. ఇలా చేనులోనే చూడటం రైతుల నుండే వినటం చాలా మంచి అనుభవం' అని సందర్శకులు అన్నారు.

ఘనంగా ఆకుకూరల ఉత్సవం







మెజార్టీ రైతులు ఆకుకూరలే పండిస్తున్నారు



మా గ్రామంలో మెజారిటీ రైతులు ఆకుకూరలను పండిస్తున్నారు. డీడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ రకాల పంటలను కలిపి వేయడంతో.. పంటలకు ఏ విధమైన రోగాలు రాకుండా అధిక మోతాదులో ఉత్పత్తి సాధ్యమవుతున్నది. ఈ ఆకుకూరల పండగకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మేధావులు, శాస్త్రవేత్తలు వచ్చి ఆశీర్వదించడం.. సూచనలు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం.

-మల్లేశం, కాసింపూర్ మాజీ సర్పంచ్

కలుపు మొక్కలు అనుకుంటున్నారు



ఇప్పుడు ఊర్లలో కూడా ఈ ఆకు కూరల పై అవగాహన తగ్గిపోయి వాటిని కలుపు మొక్కలు అనుకుంటు న్నారు. దాంతో పంటల్లో మందు కొట్టడం వల్ల ఇవి అంతరించిపోతునాయి. ఇట్లాంటి పండగలు ఇంకా ఎక్కువ చేసి ఊర్లలోని, పట్టణాల్లోని ప్రజలందరికీ తెలియజేయాలి.

- లక్ష్మమ్మ, సీనియర్ జీవవైవిధ్య రైతు

మేడికొంద తాండాలో తాగునీటి కష్టాలు

- 20 రోజులుగా నిలిచిన మిషన్ భగీరథ నీరు
- కుంటలకు దారి పడుతున్న తాండావాసులు

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మేడికొంద తాండాలో 20 రోజులుగా గిరిజనులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఐదేళ్ల క్రితం ఉన్న పరిస్థితి మళ్లీ వచ్చిందంటూ తాండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 70 ఇండ్లు 250 జనాభా కలిగిన ఈ తాండాకు గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ ద్వారా నల్లా నీటి కనెక్షన్లు ఇచ్చారు. అయితే గత 20 రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపిపోవడంతో.. ఈ తాండా వాసులకు మళ్లీ తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఐదేండ్ల క్రితం ఎలాగైతే కుంటలు, చెరువుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకునేవారో. ప్రస్తుతం కూడా అదే దుస్థితి నెలకొన్నది. ఈ తాండాలో పాత కాలములో ఏర్పాటు చేసిన రెండు చేతి పంపులు ఉన్నప్పటికీ 10 నుండి 20 బిందెల వరకు మాత్రమే నీరు వస్తున్నది. చేతిపంపుల హ్యాండిల్స్ పది నిమిషాలు కిందకు మీదకు తీస్తే తప్పా.. నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. దాంతో తాగునీరు అందక తాండా వాసులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు గానీ, పాలకులు గానీ పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు దాటిపోతున్న నీటి కష్టాలు మాత్రం తప్పడం లేదని వాపోతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు విన్నవించుకు ంటున్నా. రేపు, మాపు అంటూ 20 రోజులుగా తాత్సారం చేస్తుంన్నారన్నారు. దాంతో గ్రామ శివారులోని వ్యవసాయ బోరులు, నీటి కుంటల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని.. లేని యెడల తాండా వాసులమంతా ఏకమై.. ధర్నా చేస్తామని హెచ్చరించారు.





నేడు మాల మహానాడు సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మాల మహానాడు సమావేశాన్ని నేడు(సోమవారం) అంబేద్కర్ భవన్లో మధ్యాహ్నం 2:30 గంటలకు ఉంటుందని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డా.బీ.జనార్ధన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానాడు జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా ఉద్యోగ సంఘం సభ్యులు, యువతి యువకులకు, సమావేశానికి హాజరు కావాలన్నారు. భవిష్యత్తు కార్యాచరణ గురించి సమాలోచనలు కోసం సంగారెడ్డి జిల్లా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం, సమక్షంలో పెద్దలు ఇందులో వివిధ అంశాలను, ప్రస్తుత సమస్యలను పరిష్కార మార్గాలను, తదుపరి కార్యక్రమానికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. కావున సమస్య తీవ్రతను గమనించి.. ఇదే తమ వ్యక్తిగత ఆహ్వానంగా భావించి.. సకాలంలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణలో భాగస్వాములై ముందున్న సమస్యకు సమిష్టిగా పరిష్కారం చేయుటకు ముందుకు సాగుదాం అన్నారు.

కిష్టారెడ్డికి ఘన నివాళ్లు..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కీర్తిశేషులు కిష్టారెడ్డి 9వ వర్ధంతి సభను ఏర్పాటు చేశారు. పంచగమ్మ సమాధి వద్ద ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం మా ఫంక్షన్ హాల్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జుకల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, ఎంపీ సురేష్ షెట్కార్ పాల్గొని నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కిష్టారెడ్డి నారాయణఖేడ్ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కిష్టారెడ్డితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. కాగా జహీరాబాద్ ఎంపీగా, నారాయణఖేడ్ ఎమ్మెల్యే గెలిచి అయన కలలు నిజం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, పీసీసీ సభ్యులు శంకరయస్వామి, జహీరాబాద్ మైనారిటీ నాయకులు తన్వీర్ నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, రసీద్, కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ శంకర్ సెట్ తదితరులు పాల్గొన్నారు..





స్విమ్మింగ్ కోచ్ శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ కోచ్ శ్రీనివాస్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. 2019లో గచ్చిబౌలి స్టేడియం నుంచి బదిలీపై సంగారెడ్డి స్విమ్మింగ్ కోచ్‌గా శ్రీనివాస్ వచ్చారు. నాటినుంచి సుమారు నాలుగున్నర ఏండ్ల పాటు సేవలు అందించి డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా పదోన్నతిపై కరీంనగర్ జిల్లా వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో టీఎస్జీవో జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ అలీ, స్విమర్స్ శాలువా, పూలమాలతో కోచ్ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించి సన్మానించారు. సంగారెడ్డి జిల్లా నుంచి పదిమంది సిమ్మర్స్‌ను రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబచ్చే విధంగా శ్రీనివాస్ తీర్చిదిద్దారని.. అంతేకాకుండా ఎంతోమంది స్విమర్స్‌కు స్విమ్మింగ్‌లో మెలుకువలు నేర్పి మన్నలను పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభినవ్, పవన్, చౌహన్ పవన్ కుమార్,కృష్ణ, కుమార్, స్విమర్స్ మొహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్, నిషిత, మోక్షిత్, మహమ్మద్ ఉజేర్, విన్సెంట్, నిర్విజ్ఞ, మాధవ్, రోషిత్, వినీత్, తక్షిత్ తోపాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, వర్కర్స్ యూనియన్ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా యాదగిరి, సదానందం..



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మెడికల్ కళాశాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియం (సీఐటీయూ అనుబంధం) సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎం. యాదగిరి, కార్యదర్శిగా సదానందం, కోశాధికారిగా ఎం. లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్‌గా డి. మహేందర్, వైస్ ప్రెసిడెంట్‌గా డి.సునీత, సహాయ కార్య దర్శిగా డి.భాగ్యలక్ష్మి కమిటీ సభ్యులుగాఎం.ప్రసాదు, ఎం. నాగార్జున, కె.సుధీర్ బి. లక్ష్మీ ప్రియాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యద ర్శులు ఎం.యాదగిరి, సదానందం మాట్లాడుతూ.. కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరం తరం కృషి చేస్తామన్నారు. కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇలాంటి వివిధ రకాల సమస్యలతో కార్మి కులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని.. ఈ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామ న్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేసి.. సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోరాటాల చేస్తామని హెచ్చరించారు.

కాలుష్య పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పశువులు మృత్యువాత పడిన రైతు కుటుంబాలను ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య



నవతెలంగాణ-జిన్నారం, ఐడీఏబొల్లారం

జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం కాజిపల్లి, బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వాయు, నీరు, గాలి తీవ్రమైన కాలుష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమల పైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కాలుష్యం వల్ల ఈ ప్రాంతంలో చేపలు, జంతువులు మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్రజలు అనేక రకాల రోగాల బారిన పడుతున్నారన్నారు. మహిళలకు అనేక సమస్యలు వస్తున్నాయని నవజాత శిశువులపై కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంటు న్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల గడ్డపో తారం పంచాయతీ పరిధి కిష్టయ్యపల్లిలో, అలాగే కాజిపల్లిలో రైతులకు సంబంధించిన గేదెలు కాలుష్య జలాలు తాగి మృత్యువాత పడ్డాయన్నారు. ఆ బాధిత రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. మండల పరిధిలోని వివిధ పారిశ్రామిక వాడల్లో విచ్చలవిడిగా పరిశ్రమలు కాలుష్యం వెదజల్లుతున్నా.. ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరం ఉందదన్నారు. పీసీబి అధికా రులు చూసి చూడ నట్టుగా వ్యవరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్యంపై పీసీబీ యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కాలుష్య రక్కసిని తుద ముట్టించాలి

- 18 గేదెలు మృత్యువాత పడిన బాధిత కుటుంబానికి రూ.40లక్షల పరిహారం అందించాలి
- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జిన్నారం

పచ్చటి గ్రామాల్లో జీవ మనుగడకు ప్రమాదకరంగా మారుతున్న కాలుష్య రక్కసిని తుద ముట్టించాలని కాంగ్రెస్ నాయకులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కిష్టయ్యపల్లి గ్రామానికి చెందిన సాయికిరణ్ అనే యువరైతుకు చెందిన 18 పాడి పశువులు కాలుష్య జలాలు తాగి మృత్యువాత పడడంతో.. అతడి కుటుంబాన్ని జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ ఎంపీటీసీ జనాభాయి, మాజీ సర్పంచ్‌లు ఎంపీ అశోక్, నీరుడి శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తయ్య, ఐఎన్టీయూసీ జిన్నారం మండల ప్రెసిడెంట్ అర్జున్, మాజీ ఉపసర్పంచ్ జింకల రవిలు ఆదివారం పరామర్శించారు. యువరైతుకు చెందిన 18 పాడి పశువులు ఒకేసారి మృత్యువాత పడడం అత్యంత బాధాకరమని.. బాధిత కుటుంబానికి రూ.40 లక్షల నష్టపరిహారాన్ని ఇండస్ట్రియల్ అసోసియేషన్ బృందం అందించాలని డిమాం డ్ చేశారు.కాలుష్య రక్కసిని తుద ముట్టించే ందుకు శాశ్వత చర్యలు చేపట్టాలన్నారు. ఈ కాలుష్యం గురించి జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగని యెడల.. పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగు రాజు, గడ్డపోతారం నారబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హైడ్రా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరిట డ్రామాలు ఆడుతున్నదని బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు 2024 కార్యశాల(వర్క్ షాప్)ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం లక్ష్యంగా పనిచేస్తున్నామని.. కార్యకర్తలు నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరిట డ్రామాలు చేస్తున్న దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువులు, కుంటలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ఆక్రమించిన వారి పైన.. అలాగే వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపైన ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్ని ప్రభుత్వ భూములు, చెరువులు, కబ్జాకు గురయ్యాయో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నామమాత్రపు తొలగింపుల ద్వారా నాటకాలు ఆడవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. అంజి రెడ్డి, ఏ.విష్ణువర్ధన్ రెడ్డి, ఆదిలి రవీందర్, ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అనంతరావు కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణస్వామి జయంతోత్సవానికి భారీగా తరలి రావాలి



నవతెలంగాణ-జోగిపేట

ఈనెల 27న వట్‌పల్లి దుద్యాల సర్వేశ్వర ఆశ్రమం ఆవరణలో నిర్వహించే ముదిరాజ్ కుల వ్యవస్థాపకుడు కీర్తిశేషులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 132వ జయంతి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి ముదిరాజులు భారీగా తరలిరావాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం అందోల్ మండలం నాదులాపురం గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. వట్పల్లి లోని దుద్యాల గ్రామ సర్వేశ్వర ఆశ్రమంలో జరగబోయే కృష్ణ స్వామి జయంతి ఉత్సవాలకు ముదిరాజు కులస్తులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమదనికి ప్రముఖులు, రాజకీయ నాయకులు, తెలంగాణ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, ఫైనాన్స్ కార్పొరేషన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఇతర జిల్లా నాయకు హాజరవుతారన్నారు. ముదిరాజ్ కుల పెద్దలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ముదిరాజ్ కులస్తుల కోసం కృష్ణస్వామి అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

తిమ్మక్‌పల్లిలో పడకేసిన పారిశుద్ధ్యం





నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దీనితో దోమలు అధికం కావడంతో గ్రామస్తులకు జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు చెత్తను స్వీకరించాల్సిన పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో పాటు మురికి కాలువలు, రోడ్ల వెంట చిత్తచెదారం పేరుకుపోవడంతో తరచూ రోగాల బారిన పడుతున్నామని సంబంధిత శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవరించడంతో ఈ దుస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందన్నారు. గ్రామంలో ప్రధాన రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతుందని గ్రామస్తులు అధికారుల పని తీరుపై మండిపడుతున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో పాటు వీధులన్నీ అపరిశుభ్రంగా మారిపోతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యేకంగా శ్రద్ధ వహించి తిమ్మక్ పల్లిలో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ పనులను వేగవంతంగా పూర్తి చేసి వీధులనూ శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నవతెలంగాణ వార్తకు స్పందన



- డీ7 కాల్వలో మట్టి,గడ్డి తొలగింపు ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి

నవతెలంగాణ వార్తకు ఇరీగేషన్ శాఖాధికారులు స్పందించారు. 2024 ఆగస్టు 10న 'కాల్వలీట్లా..నీరు పారేదెట్లా' అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రిక వార్తను ప్రచురించింది. అన్నపూర్ణ జలాశయం నుంచి మండలంలోని అయా గ్రామాల రైతుల పంటల సాగుకు, చెరువులను నింపడానికి వినియోగించే ప్రధాన డీ7 సాగు కాల్వలో పేరుకుపోయిన మట్టి, గడ్డిని జేసీబీ యంత్రంతో తొలగింపు ప్రక్రియను ఇరిగేషన్ అధికారులు చేపట్టారు. అన్నపూర్ణ జలాశయం నుంచి బెజ్జంకి శివారు వరకు ఇరిగేషన్ అధికారుల అదేశానుసారం కాల్వలో మట్టి, గడ్డి తొలగింపు ప్రక్రియ చేపట్టామని అదివారం సిబ్బంది తెలిపారు. కాల్వలో పేరుకుపోయిన మట్టి, గడ్డి తొలగింపు ప్రక్రియను చేపట్టిన అధికారులకు అయా గ్రామాల రైతులు దన్యావాదాలు తెలిపారు.

తెలంగాణ సాహితీ వైభవం గోలకొండ సంచిక



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణలో కవులు లేరన్న నిందా నానుడి నుంచి గోలకొండ సంచిక ద్వారా 354 మంది తెలంగాణ కవులను పరిచయం చేసిన మహనీయులు కవి సురవరం ప్రతాపరెడ్డి సేవలు మరువలేనివని బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం, కవి బస్వ రాజ్ కుమార్ అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా సిద్దిపేటలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, వారు మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి రచయితగా, జర్నలిస్టుగా పలు విధాలుగా ప్రజల మధ్య నిలిచి, నిజాంకు వ్యతిరేకంగా పోరాడి, గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొని ప్రజల్లో చైతన్యం తెచ్చిన గొప్ప మనిషి అని అన్నారు. విలువైన సాహిత్యం ప్రజలకు అందేలా గ్రంథాలయాల ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని రచయితలు ముందుకు సాగాలన్నారు.

రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదం



- ఒకరు మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక శివారులోని ఆనంద నిలయం వృద్ధాశ్రమం సమీపంలో రాజీవ్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు... హైదరాబాద్ వైపు నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు డ్రైవర్ అతి అతివేగంగా వెళుతూ ముందుగా వెళ్తున్న బుల్లెట్ మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టి సడన్ బ్రేక్ వేశాడు. కారు వెనకాలే వస్తున్న మరో మోటార్ సైకిల్ కారుకు తగిలి ముందుకు వెళ్లి బుల్లెట్ మోటార్ సైకిల్ కు తగిలి కింద పడిపోయాడు. దాంతో మోటార్ సైకిల్ పై ఉన్న కొమరవెల్లి మండలం గురువాన్నపేట గ్రామానికి చెందిన అందే వీరేశం(36) తలకు బలమైన గాయాలు తగిలాయి. అలాగే బుల్లెట్ మోటార్ సైకిల్ పైన ఉన్న ఇద్దరికీ గాయాలు కాగా వీరిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందే వీరేశం చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరేశం గురువాన్నపేట నుంచి శనిగరం బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు

- పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్ పార్టీ నాయకులు, హుస్నాబాద్ మాజీ కౌన్సిలర్ దొడ్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాల్గొని దొడ్ల శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని, ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అనంతరం హుస్నాబాద్ లోని హనుమాన్ నగర్‌లో భూక్యా మోతీలాల్ నాయక్ గృహ ప్రవేశానికి సతీష్ కుమార్ హాజరయ్యారు. హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాస శ్రీనివాస్ కుమారుడు ఇటీవల బైక్ ప్రమాదం కాగా శ్రీనివాస్ ఇంటికి సతీష్ కుమార్ వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముదిరాజ్‌లు



నవతెలంగాణ-నంగునూరు

హైదరాబాద్ నగర మొదటి మేయర్, బహుజన సంఘాల నిర్మాత కీర్తిశేషులు కొరివి కృష్ణస్వామి 131వ జయంతి పురస్కరించుకుని సిద్దిపేటలో జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నంగునూరు మండలం ముదిరాజ్‌లు తరలివెళ్లారు.ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో ముదిరాజ్, మత్స్య సహకార సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. అక్కడ నుంచి సిద్దిపేటకు టు వీలర్, త్రీ వీలర్ వాహనాల్లో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గౌర బోయిన సంపత్, సొప్పరి ఎల్లదాస్,చింతల సత్తయ్య ,రాజు సంఘం సభ్యులు తదితరులు వెళ్ళారు.


మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు



నవతెలంగాణ- కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నను రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కె.కిషోర్ కుమార్ గౌడ్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పట్నం వేసిన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, సార్ల సురేష్, బీసీ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మర్పడగ క్షేత్రంలో జిల్లా సబ్ జడ్జ్ ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సబ్ జడ్జ్ అర్జున్ కుటుంబ సమేతంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలో అభిషేకంలో స్వయంగా పాల్గొని విజయదుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ సబ్ జడ్జ్‌ను శేష వస్త్రాలతో సత్కరించారు.

భద్రాచల ముత్యాల తలంబ్రాల పంపిణి



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో భక్తులకు భద్రాచల ముత్యాల తలంబ్రాలు పంపిణీ చేసినట్లు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నుంచి కూడా గోటితో వడ్లను వలిచి తలంబ్రాలను భద్రాచలం పంపించినట్లు తెలిపారు. ఇప్పుడు అక్కడి నుంచి వచ్చిన తలంబ్రాలను భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామభక్త సేవా బృందం సభ్యులు బచ్చు లక్ష్మణ్, బైరి మురళి, అయిత శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న నంగునూరు చౌడు చెరువు

- పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ -నంగునూరు

నంగునూరులోని చౌడు చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గత రెండేళ్ల నుంచి ఎఫ్‌టీఎల్ భూమి లో మట్టి నింపుతూ రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారు. కొంత మంది భూమిలో వెంచర్ వేసి, కడీలు వేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారు. అయినా అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదు. ఇదంతా తహసీల్దార్ కార్యాలయం ముందు భాగంలో ఈ తంతు సాగుతున్న రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం లేదన్న విమర్శలకు తావిస్తుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న భూమి అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఒకరి తర్వాత ఒకరు నిర్మాణాలను ప్రారంభిస్తున్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలని విన్నపం

చెరువులను నమ్ముకొని చేపల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులను ప్రభుత్వం చెరువుల కబ్జాలు ఆపి తమ కుటుంబాలను ఆదుకోవాలని నంగునూరులో తాహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుకు ముదిరాజ్ సంఘం నాయకులు విన్నవించారు. దీంతో హరీశ్ రావు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మాజీ మంత్రి ఆదేశాలు ఇచ్చినప్పటికీ నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మత్స్యకారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అదికారుల ఆదేశాలు బేఖాతారు

నంగునూరుకు ఆనుకొని చెరువు ఉండడంతో, విలువైన భూమి కావడంతో దాన్ని కబ్జా చేయాలని ఉద్దేశంతో అక్రమార్కులు అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ ఎఫ్‌టీఎల్ శిఖం భూముల్లో నిర్మాణాలను కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ చౌడు చెరువును మిషన్ కాకతీయ పథకంలో రూ 34.74 లక్షలు ఖర్చు పెట్టి చెరువును మరమ్మత్తులు చేశారు. గ్రామంలోని చౌడు చెరువు కింద సర్వే నంబరు 1454లో 17.05 ఎకరాల్లో శిఖం భూమి ఉంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నపటికీ చెరువులో చేపడుతున్న నిర్మాణాలు ఎవరికి కనబడటం లేదని గ్రామస్థులు తెలిపారు. అధికారులు అందిన కాడికి దండుకొని చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కబ్జాల పరంపర ఇలానే కొనసాగితే భవిష్యత్తులో చౌడు చెరువు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయకట్ట రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సామాజిక సర్వే చేయాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



నవతెలంగాణ-గజ్వేల్

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక, ఆర్థిక సర్వేకు కమిషన్ వేసి ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌లను శాస్త్రీయంగా వర్గీకరించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. రిజర్వేషన్ అనుకూల వ్యతిరేక వాదులు రెచ్చగొట్టె వాఖ్యలు చేసి అణగారిన కూలాల మధ్య మరింత అగాధాన్ని పెంచు తున్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టీల పై నేటికి కొనసాగుతున్న అంటరానితనం, కుల వివక్ష, అణచివేత, సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి పై అధ్యయానానికి ప్రత్యేక జాతీయ స్థాయి కమిషన్ వేసి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను శాస్త్రియంగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని డిమాండ్ చేశారు. అణగారిన కులాల మధ్య మరింత అగాధాన్ని పెంచెందుకు మను వాదులు అగ్రకులాలు చేసె కుట్ర, మాయలో పడి రిజర్వేషన్ అనుకూల, వ్యతిరేక వాదులు రెచ్చగొట్టె వాఖ్యలు చెయకుండా సహనంతో ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిం చాలన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, వివక్ష వల్ల రిజర్వేషన్ ఫలాలు అందక నేటికి ఊరికి దూరంగా అంటరానితనం, అవమానాలు ఆకలికి గురవుతు స్థిర నివాసం లేకుండా సంచార జీవితం గడుపుతున్న ఎస్సీ, ఎస్టీ కులాలకు, కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతగా వర్గీకరణ ఫలాలు అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ల రిజర్వేషన్లను రాష్ట్రంలో పెంచుతామనె హమిని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకొవాలన్నారు. క్రిమిలేయర్‌ను కేవలం ఎస్సీ ఎస్టీ లకే పరిమితం చేయకుండా ప్రధాన మంత్రి పదవి నుంచి అన్ని స్థాయిలలో న్యాయ, పరిపాలన, విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో అన్ని కులాలలో క్రిమిలేయర్‌ను అమలు చేయలన్నారు. తరతరాలుగా అనధికారంగా రిజర్వేషన్ లను అనుభవిస్తున్న అగ్రకులాలకు క్రిమిలెయర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అన్ని రంగాలలో అగ్రకులాలు తిష్ట వేశాయన్నారు. డాక్టర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్‌లను పొంది ఉన్నత స్థాయిలో వున్న కుటుంబాలు రిజర్వేషన్ లను స్వచ్ఛందంగా వదులుకొని నేటికి అభివృద్ధికి దూరంగా వున్న తోటి ఎస్సీ ఎస్టీ లు అవకాశాలు అందుకునే విధంగా ప్రయత్నించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శకాలను రూపొం దించాలన్నారు. విద్య, ఉపాధి అవకాశాల పై పార్లమెంటులో చర్చించి సమగ్ర కార్యచరణనను ప్రకటించా లన్నారు. ఎస్సీ క్రిస్టియన్ లకు ఎస్సీ హొదా కల్పించా లన్నారు. ఇప్పటి వరకు రిజర్వేషన్‌లను అనుభవిం చిన కుటుంబాల వివరాల సేకరణ జరిపి వారికి ప్రాధన్యాత క్రమంలో రిజర్వేషన్ లను కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ చేస్తు ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాలని, వర్గీకరణ డిమాండ్ నేరవెరినందున భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్న మనువాద బీజేపీ చెర నుంచి యంఆర్‌పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ బయటపడి డాక్టర్ అంబేద్కర్ చూపిన రాజ్యాధికారం కొసం ఐక్యపొరాటానికి సిద్ధం కావాలని కొరారు. సమాజ మార్పుకొసం జీవితాలను త్యాగం చేసిన మాలలను మనువాదులుగా చిత్రికరించడం మంద కృష్ణకు తగదన్నారు. యం అర్ పిఎస్ ఉద్యమానికి అనేక మంది మాలలు మద్దతు ఇచ్చారనె విషయాన్ని మరువద్దన్నారు. తోటి అణగారిన కులాల ను శత్రువులు గా,దొపిడి దారులుగా ముద్రలు వేయడం మానుకొవలన్నారు. దళితులు మనువాదానికి వ్యతిరేకంగా, భారత రాజ్యాంగ రక్షణకు ఐక్యపొరాటాలు చేయడమే తక్షణ కర్తవ్యం అన్నారు.

పల్లాకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు

- హైడ్రా పేరుతో కాంగ్రెస్ హైడ్రామా
- మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి



నవతెలంగాణ-చేర్యాల

ఎమ్మెల్యే పల్లాకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు పెడుతున్నారని, హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి హై డ్రామా చేస్తున్నారని చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి మండిపడ్డారు. చేర్యాల పట్టణ కేంద్రంలో ఆదివారం మంగోలు చంటి విలేకరులతో మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. గత కొన్ని నెలలుగా జనగామ నియోజకవర్గంలోని ప్రజలకు ఎమ్మెల్యే తమ నీలిమ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తూ, అనురాగ్ యూనివర్సిటీలో ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది విద్యార్థులకు ఫీజులు తగ్గిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్న పల్లాని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. అనురాగ్ యూనివర్సి టీ అక్రమ కట్టడాలు జరిగాయని హైడ్రా పేరుతో ఎమ్మెల్యే పల్లాకు నోటీసులు పంపించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రజా కోర్టులో పల్లాకు వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకనే పల్లా పై హైడ్రా పేరుతో అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నేతల అక్రమ కట్టడాలను కూల్చివేయగలరా అని ప్రశ్నించారు. సెలబ్రిటీల నిర్మాణాలు కూల్చివేసి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారన్నారు. రుణమాఫీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే హైడ్రాతో హైప్ ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కబ్జా అయిన భూము లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అంబేడ్కర్ వర్సిటీలో అందరికి అందుబాటులో నాణ్యమైన విద్య



నవతెలంగాణ-సిద్దిపేట

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య లభిస్తుందని, అడ్మిషన్లు ప్రారంభమైనవని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి నైపుణ్య శిక్షణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్ సాల్మన్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ క్రిష్ణారెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్రంలో 2024 -25 విద్య ఏడాదికి సంబంధించిన కరపత్రాన్ని డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, డాక్టర్ పడాల లక్ష్మణ్‌లతో కలసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2024-25 విద్యా ఏడాదికి గాను డిగ్రీ(యూజీ)బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో, పీజీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వరకు అవకాశం ఉన్నదని, ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని సూచించారు. రెగ్యులర్ డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందుబాటులో ఉందని, నాణ్యమైన విద్యను అందిస్తుంది అని తెలిపారు. డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పీజీ కోర్సులు ఇయర్‌వైజ్ స్కీంలో నిర్వహిస్తున్నామన్నారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ను అందజేస్తున్నామన్నారు. వివిధ వృత్తిలో పనిచేస్తూ కూడా ఓపెన్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిచేసుకునే అవకాశం ఉందన్నారు. సందేహాలను నివృత్తి కోసం దగ్గరలో ఉన్న స్టడీ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రోటకాలు లేని నాయకులు కేసీఆర్‌ను విమర్శిస్తారా..?

- ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు



నవతెలంగాణ-గజ్వేల్

కనీసం ప్రోటకాలు లేని నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని ఎఫ్డీసీ మాజీ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కొందరు నాయకులు పని కట్టుకొని కేసీఆర్ను విమర్శిస్తున్నారని అన్నారు. కనీస అవగాహన కూడా లేని నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. వేల కోట్ల అభివృద్ధితో గజ్వేల్ అన్ని రంగాల్లో తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ కు మంజూరైన నిధులను కాపాడుకోలేని అసమర్థులు బీఆర్ఎస్ నాయకులను విమర్శించడం ఎంతవరకు సమంజసం అన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి రూ.170 కోట్ల నిధులు మంజూరు అయితే వాటిని గజ్వేల్కు తెచ్చి అభివృద్ధి చేసే తెలివి లేదని కేవలం రైతు రుణమాఫీతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇంకా 65శాతం రుణమాఫీ కావాలని ఆ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రోటకాలు లేని నాయకులు వెళ్లి నిలదీయాలన్నారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు. గజ్వేల్ నుంచి వయా మల్లన్న సాగర్ మీదుగా నాలుగు లైన్ల రోడ్డు మంజూరు అయిన దాన్నికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని సూచించారు. రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు పనులను పూర్తి చేయాలని వాటిపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం సరైన విషయం కాదన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాలని విమర్శలు మానుకోవాలని సూచించారు.

యూనిఫైడ్ పెన్షన్ స్కీంతో ఉద్యోగులకు మేలు జరగదు

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు యూనిఫైడ్ పెన్షన్ స్కీం పేరుతో కొత్త పెన్షన్ పథకాన్ని ఏప్రిల్ ఒకటి 2025 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించిందని, ఆ స్కీమ్‌తో ఉద్యోగులకు మేలు జరగదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ25 ఏళ్ల సర్వీసుచేసిన ఉద్యోగి చివరి 12 నెలల జీతంలో 50 శాతం పెన్షన్ గా చెల్లిస్తారని, ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం పెరిగినప్పుడు పెన్షనర్లకు కూడా పెరుగుతుందని, కానీ అది వర్తించకుండా ఉందని, గతంలో వలెనే గ్రాట్యూటీ కూడా ఉంటుందని, ఆరు నెలల సర్వీస్ ఒక నెల జీతం, కరువుభత్యం లో 10 శాతం అదనపు గ్రాట్యుటిగా చెల్లిస్తారని, అయితే సీపీఎస్ పథకంలో వలెనే ఉద్యోగ జీతంలో నుంచి 10 శాతం మినహాయింపు ఉంటుందని అన్నా రు. ఇది సీపీఎస్‌కు మరో రూపమే తప్ప పాత పెన్షన్ విధానం కాదని, స్టాక్ మార్కెట్లలో పెట్టిన డబ్బు పై పెన్షన్ ఇవ్వడానికి సరిపడినంత ఆదాయం రాకపోతే ప్రభుత్వం భరిస్తుందని, ఇందుకు గాను ప్రభుత్వ వాటా 14 శాతం నుంచి 18.5 శాతానికి పెంచ వలసి ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ వంటిదేనని, పాత పెన్షన్ విధానం కాదన్నారు. ఈ పథకాన్ని అందరూ తిరస్కరించాలని, ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేయాలని ఇతర ఉపాధ్యాయ సంఘాలను కోరారు.

ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖాన

- శిఖిలావస్థలో ఉన్న భవనం
- త్వరలో నూతన ఆసుపత్రి ప్రారంభించాలన్న గ్రామస్తులు





నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రారంభానికి నోచుకోని పల్లె ఆసుపత్రి పేద ప్రజలకు సకాలంలో సౌకర్యాలతో వైద్యం అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అక్బరుపేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని నెలల క్రితం పేద ప్రజల కొరకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని గత ప్రభుత్వం పల్లె దవాఖానను నిర్మించారు. నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మరో వైపు వర్షాకాలం కావడంతో ఆదివారం దవాఖాన పై వర్షపు నీరు పేరుకుపోయి స్విమింగ్ పూల్ లా మారడంతో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షపు నీరు అలాగే ఉంటే స్లాప్ శిథిలాలు పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పస్తుత ప్రభుత్వం సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పేద ప్రజల కొరకు నిర్మించిన పల్లె దవాఖానను అందుబాటులోకి తీసుకొచ్చి, పేరుకుపోయిన వర్షపు నీరు తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

వాసవి వనిత క్లబ్ సేవలో అభినందనీయం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి వనిత క్లబ్ నిరుపేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ముక్తా శ్రీనివాస్, లక్సెట్టిపేట మున్సిపల్ చైర్మెన్ నలమసు కాంతయ్యలు అన్నారు. ఆదివారం గౌరిశెట్టి భాగ్య లక్ష్మి శ్రీనివాస్ దంప తుల ఆర్థిక సహాయంతో పాత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వారు మినీ వాటర్ ట్యాంక్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట వాసవి క్లబ్ వనిత వారు ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే, ఆపత్కాలంలో రక్త దానము, పేద యువతి వివాహానికి పుస్తే మట్టలు, అభాగ్యులకు అన్నదానం చేస్తున్నందుకు అధ్యక్షురాలు వాణిని, వారి కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నాయకులు గంప శ్రీనివాస్, రేణికుంట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు అయిత రత్నాకర్, మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, వాసవి క్లబ్స్ నాయకులు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, కోశాధికారి చింత రజని, తదితరులు పాల్గొన్నారు.

20ఏళ్లుగా పసి పిల్లల్లా మొక్కను పెంచితే చెట్లు పెరిగాయి

- ఎమ్మెల్యే హరీశ్ రావు




నవతెలంగాణ-సిద్దిపేట

20 ఏళ్లగా పసిపిల్లల్లా మొక్కలను పెంచితే చెట్లు పెరిగాయని, చెట్ల కొమ్మలు నరకండి కానీ చెట్లను కాదని, పూర్తిగా చెట్లను తీసేయడం పై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట మెదక్ రోడ్డులో అకారణంగా చెట్లు కొడుతుండగా అటువైపుగా వెళుతున్న హరీశ్ రావు గమనించి ఆగి, ఎందుకు చెట్లను నరికి వేస్తున్నారని విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించారు. కరెంట్ తీగలకు చెట్లు అడ్డంగా ఉంటే చెట్లను నరికి వేయడం ఎందుకు అని నిలదీశారు. అడ్డం వచ్చినట్లయితే చెట్టుపైన ఉన్న కొమ్మలను మాత్రమే తీసివేయాలి కానీ, పూర్తిగా చెట్లను తొలగించి పర్యావరణానికి ఎందుకు నష్టం చేస్తున్నారని అధికారులను మందలించారు.. ఎలాంటి ముందు చూపు లేకుండా, పర్యవేక్షణ లేకుండా గుడ్డిగా కార్మికులను పెట్టి చెట్లను తొలగించడం అధికారుల నిర్లక్ష్యమని అన్నారు. చెట్లను తొలగించడం సులువైన పని కానీ, వాటిని పెంచడానికి 20 ఏళ్లు పట్టిందని, పర్యావ రణానికి ఎంతో ఉపయోగపడే చెట్లను విచక్షణారహితంగా తొలగించడం దుర్మార్గమని, తొలగించాలని ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

కృష్ణాష్టమి క్యాన్వాస్ చిత్రాన్ని ఆవిష్కరణ

- ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం



నవతెలంగాణ-సిద్దిపేట

కృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరిం చుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ఆదివారం కృష్ణాష్టమి క్యాన్వా స్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకా రులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుని బోధనలు ప్రతిఒక్కరికి కనువిప్పు కావాలని, అందరు సుఖశాంతులతో ఐక్యమత్యంగా, భిన్నత్వంలో ఏకత్వంగా బతకాలని, తెలంగాణ రాష్ట్రం అన్నింటా ముందుండి, భారతదేశం ప్రపంచానికే మార్గదర్శనం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, ఎండి రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

మజీద్ కమిటీ చైర్మెన్ మతీన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

తంజీముల్ మజీద్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైన సయ్యద్ మతీన్‌ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ మైనార్టీల అభిమానాన్ని చూరగొని అత్యధిక మెజారిటీతో మతీన్ గెలుపొందడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. సామాజిక సేవే లక్ష్యంగా ఆయన లయన్స్ క్లబ్ తో పాటు వివిధ సేవా సంస్థల్లో పనిచేసి ముస్లిం మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభిమానం చురగొన్నట్లు తెలిపారు. ముఖ్యంగా గజ్వేల్ మైనార్టీల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. పట్టణంలోని మజీదుల మరమ్మత్తులు, వివిధ అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి నిధులు మంజూరీ చేయించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ నిమ్మ రంగారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్‌లో జరిగిన అవకతవకల పైన సంగ్ర విచారణ చేయిస్తా

- 7వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



గతంలో క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన అవకతవకల పైన సంగ్ర విచారణ చేయించి, ప్రజలకు వీరు చేసిన నిర్వాకాలు వెలుగులోకి తీసుకువస్తామని ఏడో వార్డు కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ వస్తుందని అక్కస్సుతో, కాంగ్రెస్ పార్టీపై, పార్టీలో చేరిన వారిపై బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమపై తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను గందరగోళ పరిస్థితుల్లో పడేస్తున్నారు అన్నారు. గతంలో వారు చేసిన తప్పుడు పనులను మేము చేస్తున్నామని అనడం అవివేకం అన్నారు. తమపై ఆరోపణలు చేస్తున్న వారు చిల్లర రాజకీయాలను మానుకోవాలని కోరారు. త్వరలోనే కొత్త కమిటీలను వేయించి, అధికారులతో ఇక్కడ జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తామన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం గ్రామ బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు పబ్బోజు శివానందచారి, నాగజ్యోతి రిసెప్షన్ వేడుకకు ఆదివారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లింగాల సాయన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, రంగు యాదగిరి, తిరుపతి నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

అంబులెన్స్ డ్రైవర్ లింగం కుటుంబానికి ఆర్థిక సహకారం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి లో 108 అంబులెన్స్ వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్న కామరెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన కైరంకొండ లింగం కుటుంబానికి 108 సిబ్బంది ఆర్థిక సహకారాన్ని అందించారు. అనారోగ్య కారణాలతో మరణించిన లింగం కుటుంబ సభ్యులను ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఆదివారం పరామర్శించారు. తక్షణ సాయంగా అంత్యక్రియల కోసం 108 సంస్థ ద్వారా వచ్చిన రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. 108 రాష్ట్ర ఉద్యోగుల ఐక్యవేదిక సిబ్బంది సైతం రూ.5 వేల ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఇందులో108 అంబులెన్స్ సర్వీసెస్ సిబ్బంది ఉన్నారు.

మల్లన్న ను దర్శించుకున్న సౌత్ సెంట్రల్ జోన్ రైల్వే ఏజీఎం

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నను సౌత్ సెంట్రల్ జోన్ రైల్వే ఏజీఎం ధనుంజయులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి శేష వస్త్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ బాలాజీ , ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చకులు పడిగన్న గారి ఆంజనేయులు, మహదేవుని సాంబయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

- ఏకకాలంలో రూ.2 లక్ష రుణమాఫీ చేసిన ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

నవతెలంగాణ-మిరుదొడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్వాల మాజీ సర్పంచ్ కిష్టయ్య అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే రెండు లక్షల చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోని సాధ్యమైంది అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ కావడం పట్ల రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు మాత్రం రుణమాఫీ చేయడం లేదని అబద్ధపు వాక్కులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు ఉన్నప్పుడు ఎందుకు రుణమాఫీ అందరు రైతులకు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనుకరెడ్డి, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నిద్రపోతున్న నిఘా నేత్రాలు



- పర్యవేక్షణ లేకపోవడమే వృధాగా ఉన్న సీసీ కెమెరాలు
- గ్రామ పంచాయతీలో నిధులు సమీకరించి వృధాగా నిలిచిన నిఘా నేత్రాలు

నవతెలంగాణ-మిరుదొడ్డి

నిఘా నేత్రాల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ఎక్కడికి అక్కడే స్తంభాలకు వేలాడుతూనే ఉన్నాయి. గ్రామాల్లో దొంగతనాలు జరుగుతున్న దొంగలను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇబ్బందులు పాలవుతున్నారు. గ్రామ పంచాయతీల గ్రామస్తులు సహకారంతో గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు . ఈ గ్రామంలో చూసిన సీసీ కెమెరాలు నిద్రపోతూనే ఉన్నాయి. మిరుదొడ్డి మండల కేంద్రంలో మెయిన్ చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అవి పని చేయడం లేదు. ధర్మారం, లింగుపల్లి, మిరుదొడ్డి, మల్లుపల్లి పలు గ్రామాల్లో పంచాయతీల్లో పనిచేయని సీసీ కెమెరాలు అలంకరణ పాయంగానే సీసీ కెమెరాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ఇచ్చిన డబ్బులు వృధా అయ్యా అంటున్న స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సీసీ కెమెరాల మరమ్మత్తులు నిర్వహించి వినియోగంలో తేవాలని ఆయా ప్రాంతాల ప్రజల డిమాండ్ చేస్తూ ఉన్నారు. నేర నియంత్రణలో అరికట్టాల్సిన సీసీ కెమెరాలు. మధిర మండల కేంద్రము, మండలంలోని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఎంతో డబ్బులు ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్లు. ప్రస్తుతం మండల కేంద్రంలో కానీ గ్రామాల్లో కానీ కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. వందమంది పోలీసు వారికి సమానం ఒక సీసీ కెమెరా అని పోలీసు ఉన్నత అధికారులు చెబుతూ ఉంటారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ వాటి పర్యవేక్షణ గ్రామస్థాయి పోలీసులు మరిచారు. నేర నియంత్రణ కోసం పోలీస్ శాఖ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వహణ లేమితో నిద్రపోతున్నాయి. నేర నియంత్రణలో రోడ్డు ప్రమాదాలు, ఆయా ప్రాంతాల్లో దొంగతనాలు జరిగినప్పుడు ముఖ్య భూమిక పోషించే సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలకు బాధ్యులైన వారిని, దొంగతనాలకు పాల్పడిన దొంగలను గుర్తించడం కష్టతరంగా మారింది. ఇప్పటికే కొన్ని బైకు దొంగతనాలు మధిర మున్సిపాలిటీలో జరిగిన కూడా ఇప్పటివరకు వాటి ఆచూకీ కనిపెట్టలేకపోయారు. మధిరలో పలు ప్రాంతాల్లో సీసీ కెమెరా ఏర్పాటు పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసిన కూడా కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల మధిరలో బైక్ దొంగతనాలు, మరి ఇతర దొంగతనాలకు తావునిస్తున్నాయి గ్రామాల్లో మాత్రం సీసీ కెమెరాలు అలంకారణప్రాయంగా మాత్రమే ఉన్నాయని పలు గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. అధికారులకు గ్రామ ప్రజాప్రతినిధులు కలగజేసుకొని నేర నియంత్రణ ముఖ్యపాతన పోషిస్తున్న సీసీ కెమెరాలు, మరమ్మత్తులు అవసరమైన చోట్ల ఏర్పాటును చేయవలసిందిగా మధిర మండలంలోని పరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మా గ్రామంలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు



అల్వాలలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయి. మా గ్రామంలో ఒకేరోజు ఆరు ఇల్లుల్లో చోరీ జరిగింది. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం మూలంగా దొంగలు దొరకలేదు సుమారుగా వేలకొద్దీ రూపాయల బంగారం వెండి వంటివి దొంగిలింపబడిన నేటికీ దొంగలను పట్టి పట్టుకోలేదు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే ఇలాంటి ఇబ్బందులు ఉండేవి కావు. దాతల సహకారంతోపాటు గ్రామపంచాయతీ సహకారం ద్వారా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. అవి సక్రమం గా పనిచేయకపోవడం మూలంగా ఇలాంటి దుస్థితి మా గ్రామంలో నెలకొన్నది

-ప్రసాద్ అల్వాల గ్రామస్తుడు

గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు



గ్రామపంచాయతీ, గ్రామస్తులు సహకారంతో మా గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రెండు మూడుసార్లు సీసీ కెమెరాల పర్యవేక్షణ ద్వారా గ్రామపంచాయతీ నుంచి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన వాటిని పర్యవేక్షణ చేసుకోవడం జరిగింది.కొన్ని రోజుల తర్వాత సీసీ కెమెరాలు యజమానులు సక్రమంగా రాకపోవడంతో పర్యవేక్షణ నిర్లక్ష్యంగా మారింది పోలీసులు ఈ యొక్క సీసీ కెమెరాల ఏర్పాట చూడాలని కోరారు. నిరుపేగంలో ఉన్న కెమెరాలను బాగు చేయించడంతోపాటు పర్యవేక్షణ సక్రమంగా నిర్వహిస్తే గ్రామంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటాయి.

-తాజా మాజీ సర్పంచ్ బాల నరసింహులు లింగుపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పట్టింపులు పక్కకు పెట్టాలి

- పాండవుల చెరువు పై మరమ్మతులు చేయాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి





నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ రాజకీయ పట్టింపులు పక్కకు పెట్టాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన పాండవుల చెరువు టూరిజం స్పాటు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.గత ప్రభుత్వంలో గజ్వేల్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి నియోజకవర్గం కేంద్రం కావడంతో కోట్ల ఖర్చుతో గజ్వేల్ ప్రాంతంలో టూరిజం స్పాట్లుగా నిర్మించిన చెరువులను, పార్కులను నిర్మించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పట్టింపులకు పోకుండా ప్రజలకు టూరిజం స్పాటును అందుబాటులోకి తీసుకరావాలని కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాండవుల చెరువు టూరిజం స్పాటును సీఐటీయూ బృంద సభ్యులతో సందర్శించి అక్కడ అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పరిశీలించారు. కోట్లతో ఖర్చుపెట్టి ప్రజలకు, పిల్లలకు వినోదాలకు ఉపయోగపడే ఆట వస్తువులు పూర్తిగా పాడై నిరుపయోగంగా ఉన్న వాటికి మరమ్మతులు చేపట్టాల న్నారు. మున్సిపాలిటీ పరిధిలో టూరిజం స్పాట్లను, పార్కులను కోట్లలో నిధులు ఖర్చు పెట్టి నిర్మించడం జరిగిందని వాటిని ఉపయోగం లో తీసుకురావా లన్నారు. పనులు అసంపూర్తిగా ఉండడం వలన వృధాగా నిరుపయోగంగా మారి కోట్లాది ప్రజల సొమ్ము వృధా అయ్యే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న టూరిజం స్పాట్ల పనులను, పార్కుల పెండింగ్ పనులను, గజ్వేల్ పరిసర ప్రాంతంలోని మిగతా అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు మంజూరు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన పనులలో రూ. కోట్లల్లో ఏదైనా అవినీతి జరిగి ఉంటే విచారణ చేసి వెలికి తీయాలని పెండింగ్ లో ఉన్న పనులకు నిధులను విడుదల చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రభుత్వ సొమ్మును వృధాకానివ్వకుండా చూడాలని కోరారు. ఈ పరిశీలన బృందంలో సీఐటీయూ మండల కన్వీనర్ సందిటి రంగారెడ్డి, నాయకులు సాధు రవికుమార్, కొట్టాల యాదగి రి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులతో ప్రజలు బెంబేలు

- దుబ్బాక పీఎస్ పరిధిలో యధేచ్ఛగా మద్యం విక్రయాలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులు యధేచ్చగా కొనసాగుతున్నాయి. ఉదయం మొదలుకొని అర్ధరాత్రిల్లు వరకు బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జోరుగా జరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిరాణా షాపులు, హెూటల్లు, కల్లు దుకాణాలు, కొన్నిచోట్ల ధాబాలు కేంద్రాలుగా బెల్టు షాపులను నిర్వహిస్తూ ఉన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజిపేట, దుంపలపల్లి, లచ్చపేట వార్డులతో పాటు మండలంలోని చాలా గ్రామాల్లో ఈ దందా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరుగుతుంది. పగలు రాత్రి అన్న తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు మద్యం కోసం పలు ప్రాంతాల నుంచి వచ్చి మద్యం సేవిస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల్లో తరచూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి.

అధిక సంపాదనే లక్ష్యంగా మద్యం విక్రయాలు

లైసెన్స్ పొందిన వైన్స్ దుకాణాల నుంచి ప్రతిరోజు మద్యం బాటిల్లను కొనుగోలు చేసి ఎలాంటి లైసెన్సులు పొందకుండా బెల్టు షాపుల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వైన్స్ దుకాణాలు ఓపెన్ చేయకముందే బెల్ట్ షాపుల్లో ఉదయం నుండే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఇక వైన్స్ షాపులు మూసిన తర్వాత బెల్ట్ షాపులు మందుబాబులతో నిండిపోతున్నాయి. సంపాదన బాగా ఉండటంతో బెల్ట్ షాపుల నిర్వాహకులు కొందరు ఈ బెల్ట్ షాపులనే ఉపాధి మార్గంగా మలుచుకుంటున్నారు. మద్యాన్ని బాటిళ్లలో, విడిగా కొలమానం ప్రకారం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం ప్రియులకు కొన్నిచోట్ల మద్యం సేవించడానికి ఏకంగా బార్ అండ్ రెస్టారెంట్‌లను తలపించేలా సిట్టింగ్‌లను కూడా ఏర్పాటు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

కంటి తుడుపుగా అధికారుల చర్యలు..

దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని చాలా గ్రామాల్లో మద్యాన్ని అక్రమంగా బెల్టు షాపుల ద్వారా విక్రయిస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు ఎప్పుడో ఒకసారి దాడులు చేసి వారిపై కంటి తుడుపు చర్యగా కేసులు నమోదు చేస్తున్నారు. ఇలా చేసినా బెల్టు షాపుల నిర్వాహకుల్లో మార్పు రావడం లేదు. సంపాదన బాగుండడం, అధికంగా సంపాదించాలన్న లక్ష్యంతో వీరు కేసులకు భయపడకుండా తిరిగి బెల్ట్ షాపులను నిర్వహిస్తూ ఉన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు మద్యం అక్రమంగా అమ్ముతున్న బెల్ట్ షాపులపై దాడులు చేసి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

డెంగ్యూతో మరణాలు జరుగుతుంటే సీఎం ఢిల్లీ టూర్

- ప్రతి గ్రామానికి పారిశుద్ధ్య నిర్వహణకు రూ.50వేలు విడుదల చేయాలి
- ఎంపీ రఘునందన్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో ప్రజలు విష జ్వరాలతో బాధపడుతుంటే, డెంగ్యూతో మరణాలు జరుగుతుంటే, పీసీసీ అధ్యక్షుల నియామకం కోసం, మంత్రివర్గ విస్తరణ కోసం సీఎం ఢిల్లీ టూర్ వెళ్లడంతో ప్రజల పట్ల వారికున్న బాధ్యత బయటపడిందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాబినెట్ పనిచేయడం లేదని అన్నారు. ఈరోజు ఒక రోజే ఐదుగురు డెంగ్యూతో మృతి చెందారని వార్త వచ్చిందని, రిపోర్టు అయిన కేసులే 5 అయితే, రిపోర్ట్ కానివి ఎన్నో ఉంటాయని అన్నారు. విష జ్వరాలు ప్రబలుతున్నాయని, ఆరోగ్య శాఖ మంత్రి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను వెంటనే పరిశీలించాలని కోరారు. డెంగ్యూ, విష జ్వరాలు వచ్చిన వారికి ఆసుపత్రుల్లో బెడ్స్ దొరకడం లేదని, ఈ వార్తలు పక్కకు పోయి, హైడ్రా వార్తలు ఫ్రంట్ పేజీలలో వస్తున్నాయన్నారు. హైడ్రాను తాను వ్యతిరేకించడం లేదని, సిద్దిపేట కోమటి చెరువు, దుబ్బాక రాయ సముద్రం చెరువు కబ్జాకు గురవుతే కూడా ఇక్కడ కూడా చర్యలు చేపట్టాలని కోరారు. ఎక్స్‌పైర్ అయిన మందులు కొన్ని ఆసుపత్రుల్లో ఇవ్వడం మూలంగా మరణాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ లోపం మూలంగానే దోమల బెడద ఎక్కువైందని, జ్వరాలు వస్తున్నాయని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి వెంటనే ప్రతి గ్రామానికి రూ.50 వేల ప్రత్యేక గ్రాంటును పారిశుద్ధ్య నిర్వహణ కోసం విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణ కోసం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మాఖ్దూమ్ మొయినుద్దీన్ చరిత్ర సమాజానికి తెలియాలి

- భారతదేశం గర్వించదగ్గ గొప్ప నేత మొయినుద్దీన్
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భారత స్వాతంత్ర్య ఉద్యమకారుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, కార్మికనేత, విప్లవ కవి, కామ్రేడ్ మాఖ్దూమ్ మొయినుద్దీన్ చరిత్రను ప్రస్తుత సమాజానికి తెలియజేసేలా ప్రభుత్వం కృషి చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ అన్నారు. ఆదివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో మాఖ్దూమ్ మొయినోద్దీన్ 56వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలవేని శంకర్ మాట్లాడుతూ కామ్రేడ్ మాఖ్దూమ్ మొయినుద్దీన్ 1908 ఫిబ్రవరి 4న మెదక్ జిల్లాలో జన్మించారని, చిన్నతనం నుండే అభ్యుదయ భావాలు కలిగిన వాడని, పుస్తకాలు బాగా చదివేవారని అన్నారు. కాలేజీ రోజులు వచ్చేసరికి దేశ, ప్రపంచ పరిస్థితులపై అవగాహన పెంచుకున్న గొప్ప మేధావి అని గుర్తుచేశారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డిలతో పాటు మొయినుద్దీన్ ఒకరని అన్నారు. సాయుధ పోరాటము అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో గెలిచి 1956 నుంచి 1969 వరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా,ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్, జాగిరి సత్యనారాయణ, యెడల వనేష్ ,కనుకుంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, జేరిపోతుల జనార్ధన్ ,అయిలేని సంజీవరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్ఠకు ముస్తాబైన మార్కండేయ దేవాలయం



నవతెలంగాణ-తొగుట

మార్కండేయ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కోసం ముస్తాబయిందని పద్మశాలి సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో మార్కండేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు పూర్తి చేశా మని అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26 తేదీ నుంచి 28వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట వేడుకలు జరుగుతాయని అన్నారు. 26 తేదీ ఉదయం శాంతి పాదనము, గణపతి పూజ, పుణ్యవచనము, వాస్తు, క్షేత్ర పాలక, నవగ్రహ, అగ్నిప్రతిష్ట సాయంత్రం 4 గంటలకు జలదివాసం, జరుగుతాయని వివరించారు. 27వ తేదీన స్థాపిత దేవతా హవనము, మూల మంత్ర హవనం నిర్వహిస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. 28వ తేదీన ప్రాంతకాల పూజ, ఆది వాసాంగ హెూమాలు, గర్తన్యాసం 11 గంటలకు మృగశిర నక్షత్ర యుక్తతులా లగ్న పుష్కరాంశము నయంత్ర ప్రతిష్టలు, బలి, పూర్ణాహుతి, ఋత్విక్ సన్మానము, ఆశీర్వచనం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరుగుతున్న దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహింస్తామని తెలిపారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో విచ్చేసి విగ్రహ ప్రతిష్ఠ వేడుకను విజవంతం చేయాలని కోరారు

కొండంరాజుపల్లిలో బోనాల పండుగ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం కొండంరాజు పల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. గ్రామ దేవతలకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు కురియాలని ప్రజలంతా సుభిక్షంతో ఉండాలని కోరుకున్నారు. గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-రాయపోల్

మాలల సంక్షేమానికి జాతీయ మాల మహానాడు సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పొలిటి బ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి జాతీయ మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాలల ఐక్యత చైతన్యం కోసం కృషి చేయడానికి మాల నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జాతీయ మాల మహానాడు దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బొల్లం రాజేష్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు సంభాగ రాజేందర్, మద్దెల శ్రీకాంత్, బండ్ల నరేష్, బైండ్ల స్వామి, ఉప కోశాధికారి భీమ్ రాజు, కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి శ్రీకాంత్, బండారు దేవేందర్ మద్దెల బిక్షపతి, సోషల్ మీడియా సభ్యులు సుధాకర్, పవన్, నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సీ వర్గీకరణతో ఎస్సీ ,ఎస్సీ ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఎస్సీ, ఎస్సీ ఉపకులాల సంఘాలు మేల్కొని వర్గీకరణ వ్యతిరేకం పోరాటం కోసం కలిసి రావాలని కోరారు. మందకృష్ణ మాదిగ మాలలను మనువాదులతో పోల్చడం సరైనది కాదని మందకృష్ణ మాది గ వాక్యాలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు బొల్లం రాజేష్ మండలంలో సంఘం బలోపే తం కోసం నిరంత రం కష్టపడి పనిచేస్తానని తెలి పారు. అన్ని గ్రామాల్లో మాల మహానాడు కమిటీలను నియ ఎమిస్తా మని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.